సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక

చరిత్ర

నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

## జనతా గ్యారేజ్ కాదు

# ఇది శేషగిరి గ్యారేజ్

### ఇక్కడ పరిష్కారం కాని సమస్యే ఉండదు






ప్రత్యేక సంచిక

www.Sandeshtv.in

SANDESH PLUS

తమకోసమే పరితపించే వారిని ప్రజలు మర్చిపోరు. అనుక్షణం ప్రజలతోనే మమేకం అయ్యే నేతలను ఎన్నటికీ వదలరు. గుండెల్లో పెట్టుకుని చూడ్డమే కాదు  ఆ నేతల వెన్నంటే ఉంటారు. అటువంటి అరుదైన నేత



# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

# నిరాడంబరత్వానికి అద్దం పట్టే సంతకం

రావుల శేషగిరి. గాజుల రామారం డివిజన్ లో ఇంటింటా ఆ పేరు సుపరిచితం. చాలా మంది నేతలు ఉంటారు. రక రకాల రాజకీయ పార్టీలూ ఉంటాయి. ఉంటాయి కానీ చాలా తక్కువ మంది నేతలు మాత్రమే ప్రజలకు ఆత్మబంధువులా ఉండిపోతారు. ఓ పాత్రికేయుడిగా మూడున్నర దశాబ్దాలుగా ఎందరో రాజకీయ నేతలను చూశాను. చాలా మందిలో లేని ప్రత్యేకత ఏదో శేషగిరిలో ఉందని మొదట్లోనే గ్రహించాను. అదేంటో తెలుసుకోడానికి కొంత కాలం పట్టిన మాట వాస్తవం. ప్రజల తల్లో నాలికలా ఉంటూ ప్రజాసేవ చేసే నేతలను చాలా మందిని నా కెరీర్ లో చూశాను. శేషగిరి కూడా ఆ కోవకే చెందుతారు. అయితే మిగతా నేతలది ఒక దారి అయితే శేషగిరిది మరో దారి. కౌన్సెలర్ గా, కార్పొరేటర్ గా వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ వచ్చిన శేషగిరి ప్రజాసేవకు ఎంచుకున్న దారి..ఆయన అనుసరించే పద్ధతీ చాలా ప్రత్యేకం. ప్రజలు రక రకాల సమస్యలతో నేతలను కలుస్తారు. తమ గోడు చెప్పుకుంటారు. వాటిని ఓపిగ్గా వినే నేతలు తమ చేతనైనవి పరిష్కరిస్తూ ముందుకు సాగుతారు. ఇక్కడే శేషగిరి భిన్నం. ఆయన ప్రజలు చెప్పుకునే సమస్యలని నిజాయితీగా పరిష్కరించడమే కాదు ఆ సమాచారాన్ని నేరుగా ఆ ప్రజలకే ఫోన్ చేసి మరీ చెబుతారు. ప్రజలు తమ గోడు చెప్పుకునే దాకా ఆగరు..ఆయన నిత్యం ప్రజలతోనే పయనిస్తూ ఉంటారు. ఆ క్రమంలో ప్రజల జీవన స్థితిగతులను..వారి సమస్యలను స్వయంగా గమనిస్తారు. కొన్ని సమస్యల విషయంలో ప్రజలు అడక్కుండా తానే వాటికి పరిష్కారం చూపిస్తారు.

ఈ విలక్షణ శైలే  నాకు బాగా నచ్చింది. శేషగిరి రాజకీయ ఆలోచనలు కూడా భిన్నంగానే ఉంటాయి. భిన్నమైన రాజకీయ నేపథ్యం. కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చారు. అభ్యుదయ భావజాలాల నడుమ పెరిగారు. అందులోంచే నిరుపేద ప్రజల పట్ల ఆయనలో సానుకూల దృక్పథం ఏర్పడ్డానికి బీజం పడింది. ప్రజా ఉద్యమాల విషయంలో ఆయన  దూకుడుగా ముందుకు ఉరకడానికి కమ్యూనిజపు భావాలే కారణం అయి ఉండచ్చు. అయితే ఆయన తల్లిది ధార్మిక మార్గం. శేషగిరిలో ఆ భావాలూ పుష్కలంగా ఉన్నాయి. భారతీయ సంస్క ృతి, సంప్రదాయాల పట్ల ఆయనకు ఎనలేని గౌరవం. మక్కువ ఉన్నాయి. యువత మన సంస్క ృతిని వీడి  పెడదోవ పట్టడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. పరస్పర విరుద్ధమైన కాంగ్రెస్, బిజెపిలు రెండింటిలోనూ ఆయన ఇమడగలిగారు.

మధ్యలో బి.ఆర్.ఎస్. లోనూ ఉన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా  మైనారిటీ సోదరులు ఆయన వెన్నంటే ఉండడం చాలా గొప్ప విషయం. కులాలకతీతంగా, మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా, పార్టీలకతీతంగా తన సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని  ముందుకు నడిపించిన శేషగిరికి అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రజాసంక్షేమమే. పేదలను ఆదుకోవడాన్ని మించిన గొప్ప సిద్ధాంతం ఈ ప్రపంచంలోనే లేదని అంటారు శేషగిరి.అందుకే ఆయన ఏ పార్టీలో ఉన్నా ప్రజలే కాదు కార్యకర్తలు, నేతలు సైతం ఆయనతో సన్నిహితంగానే ఉంటారు. ఎంత శత్రువైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలుపుకుపోవడం శేషగిరిలో నాకు నచ్చిన మరో లక్షణం. రాజకీయాల కోసం ప్రజలను బలిపశువులను చేసే వారిని చూశాను. కానీ ప్రజల కోసం తన ఈగోని చంపుకుని శత్రువుతో చేతులు కలపడం నిజంగానే అద్భుతం. దాన్ని మించిన మానవత్వం మరోటి ఉండదని చెప్పగలను. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో  శేషగిరి  గాజులరామారం డివిజన్ లో లెక్కకు మించిన అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. అధికారంలో ఉన్నది ఏ పార్టీ ప్రభుత్వం అయినా సరే స్థానికంగా పదవిలో ఉండేది శేషగిరే.. అందుకే ప్రజలు కూడా శేషగిరికే తమ కష్టాలు సుఖాలు చెప్పుకుంటూ ఉంటారు. ఎంత చేసినా ఇంకా ఏదో ఒకటి చేయాలని పరితపించే శేషగిరి లాంటి నేతలు  నియోజక వర్గానికి ఒక్కరు ఉన్నా  దేశం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని రాజకీయ విశ్లేషకులు అంటారు.అది నూటికి నూరుపాళ్లూ నిజం. కాంగ్రెస్ నుంచి బి.ఆర్.ఎస్...అక్కడి నుండి బిజెపిలో చేరిన శేషగిరి ఏ పార్టీలో ఉన్నారన్నది ప్రశ్న కాదు..ఆయన ఏ పదవిలో ఉన్నారన్నదే ముఖ్యం. ఆయన ఉన్నత పదవిలో ఉంటే స్థానిక ప్రజలకు మేలు జరుగుతుందని ఘంటాపథంగా చెప్పచ్చు. అందుకే ఆయన అనుచరులు, అనుయాయులు, అభిమానులు కూడా ఆయన్ను భవిష్యత్తులో ఎమ్మెల్యేగా చూడాలని అనుకుంటున్నారు. ప్రజల ఆశీస్సులు ఉంటే  అది అసాధ్యం ఏమీ కాదు. ఆయన ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నా



అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



ఏ వర్గం ప్రజలకు సంబంధించి ఎలాంటి సమస్య అయినా పరిష్కరించేందుక జనతా గ్యారేజ్ పేరిట ఓ సినిమా వచ్చింది.అది కేవలం సినిమా. నిజ జీవితంలో అలాంటి వారు ఎక్కడుంటారని చాలా మంది అనుకుంటారు. కానీ మన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ప్రజలకోసమే అనుక్షణం పనిచేసే ఒక నేత ఉన్నారు. ఆయనే గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ శేషగిరి.ఆయనది జనతా గ్యారేజ్ కాదు. శేషగిరి గ్యారేజ్. తన డివిజన్ లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా శేషగిరికి చెప్పుకుంటే చాలు. మర్నాటికల్లా అది పరిష్కారం అయిపోతుంది. మూడు దశాబ్దాలకు పైగా శేషగిరి ఈ గ్యారేజ్ ని విజయవంతంగా నడుపుతున్నారు.కాంగ్రెస్, బి.ఆర్.ఎస్. పార్టీల్లో వివిధ పదవుల్లో ప్రజాసేవ చేసిన శేషగిరి ప్రస్తుతం బిజెపిలో ఉన్నారు. ఏ పార్టీలో ఉన్న శేషగిరి గ్యారేజ్ అన్నది ప్రజలకోసమే. రోజులో 24 గంటలూ వారంలో ఏడు రోజులూ ఈ గ్యారేజ్ తెరిచే ఉంటుంది.





# అనుక్షణం జనంతోనే మమేకమయ్యే

# రావుల శేషగిరి

**దశాబ్ధాలుగా జనం గుండెల్లో పెట్టుకున్నది అందుకే మరి**





మంచి చేసిన వారిని జనం ఎప్పటికీ మరవరు. అందులోనూ సాధారణ జీవితం గడిపే నిరుపేద ప్రజలు తమ గురించి ఆలోచించి..తమ అవసరాలు తీర్చే నేతలను అస్సలు మరవరు. అంతేనా..వారిని తమ గుండెల్లో పదిలంగా దాచేసుకుంటారు. అలాంటి అరుదైన నేతలను జనం ఎప్పుడూ ఆదరిస్తారు. అటువంటి నాయకుల్లో రావుల శేషగిరి ఒకరు. 1999 లో రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రావుల శేషగిరి పేరు చెబితే గాజుల రామారంలో అన్ని వర్గాల ప్రజలు పులకిస్తారు.





ప్రత్యేకించి మురికి వాడల్లో..పూరిగుడిసెల్లో ఉంటే అట్టడుగు వర్గాల ప్రజలు..రెక్కలు ముక్కలు చేసుకుని బతుకుబండి నెట్టుకొచ్చే శ్రమైక జీవులు..రక రకాల పరిశ్రమల్లో  తమ నెత్తుటినే ఇంధనంగా చేసుకుని యంత్రాలను నడిపే కార్మికులు...చిన్నా చితకా వ్యాపారాలు చేసుకుని బతుకులు వెళ్లదీసే చిరు వ్యాపారులు.. తోపుడు బళ్ల వారు అందరికీ రావుల శేషగిరి అంటే ఒక గురి. అది ఊరికే రాలేదు. పాతికేళ్లుగా శేషగిరి ఆ జనంతోనే జనంలోనే ఉన్నారు కాబట్టే ఆ జనం ఆయన గుండెల్లో ఉండిపోయారు..ఆయన్ను తమ గుండెల్లో పెట్టుకుని ఆప్యాయంగా చూసుకుంటున్నారు.



## పెద్ద దేవుల పల్లి నుండి గాజుల రామారం దాకా

# శేషగిరి రాజకీయ ప్రస్థానానికి బాటలు పరిచిన జీవన గమనం



ఎక్కడో నల్లగొండ జిల్లా మిర్యాల గూడ తాలూక పెద్ద దేవుల పల్లి శేషగిరి స్వగ్రామం. శేషగిరి తండ్రి రావుల రాఘవయ్య గ్రామ సర్పంచ్ గా వ్యవహరించారు. తండ్రి నీడలో పెరుగుతున్న రోజుల్లోనే ప్రజలతో మమేకం అవ్వడం ఏంటో చూచాయగా అర్థమైంది. కాకపోతే అదే తన భవిష్య జీవనానికి చుక్కాని అవుతుందని శేషగిరికి తెలియదు. పెద్ద దేవుల పల్లిలో సంక్షోభ పరిస్థితుల కారణంగా రావుల రాఘవయ్య కుటుంబం పొట్ట చేత పట్టుకుని హైదరాబాద్ బయలు దేరింది. అలా 1983లో నేటి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారం ప్రాంతానికి వలస వచ్చారు. ఇది అప్పట్లో మేడ్చల్ నియోజక వర్గంగా ఉండేది. ఒక పక్క చదువు. మరో పక్క బతుకు బండి నడిపేందుకు డ్యూటీలు. ఈ రెండింటినీ సవ్యసాచిలా



చక్కబెడుతూనే సామాజిక సేవారంగం వైపు చూపు. ఇందుకోసం విశ్వశాంతి సేన పేరిట సంస్థను స్థాపించి చుట్టూరా ఉన్న సమాజానికి పనికొచ్చే సేవలు అందించారు. సాటి మనిషిని ఆదుకోవడమే అజెండాగా అడుగులు వేశారు.




ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# నిజాయితీకీ..నిబద్ధతకూ మారు పేరు

## అందుకే శేషగిరిని చిన్నవయసులోనే వెన్నుతట్టిన నేతలు

ఎలాంటి స్వార్థాలు లేకుండా సమాజానికి సేవ చేయాలన్న తలంపు ..అందులోనూ చదువుకునే రోజుల్లో... అది కూడా చదువుతో పాటు తన సంపాదన తాను సంపాదించుకోడానికి ఏదో ఒక పనిచేస్తోన్న తరుణంలో. అప్పటి ప్రముఖ రాజకీయ నాయకులు కె.ఎం. ప్రతాప్ తో పరిచయం ఏర్పడింది శేషగిరికి. గిరి జీవన విధానాన్నీ..ఆయన అడుగు జాడలను నిశితంగా గమనించిన కె.ఎం. ప్రతాప్ రేపటి తరానికి ఇతనొక్క మంచి నాయకుడు అవుతాడని గుర్తించారు. అంతటితో ఆగలేదు. ఓ రోజు విద్యాసంస్థ నుండి ఇంటికి వెళ్లే సరికి ప్రతాప్ నుండి కబురు.

అర్జంట్ గా రమ్మనమని.

ఎందుకో తెలీదు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది







వెంటనే వెళ్లారు శేషగిరి. స్థానిక ఎన్నికల్లో కౌన్సిలర్ పోస్టుకి పోటీ చేద్దువుగాని సిద్ధంగా ఉండు అని ప్రతాప్ అనగానే శేషగిరికి నమ్మకం కలగలేదు. తనని ఆట పట్టిస్తున్నారేమో అనుకున్నారు. కానీ ప్రతాప్ సార్ చెప్పేది సీరియస్ గానే అని తెలియడంతో ఒక్క క్షణం ఆనందం.. ఆత్రం కలగలిపిన అయోమయంలో ఉండిపోయారు శేషగిరి. ఈ రాజకీయాలు... ఎన్నికలు ఎందుకు? వాటి జోలికి పోకు శుభ్రంగా చదువుకో అని చాలా మంది సలహా ఇచ్చారు. అయితే కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు మాత్రం లేదు నువ్వు ఈ ఎన్నికల్లో పోటీ చేయాల్సిందే అని ప్రోత్సహించారు. అంతే ఎన్నికల బరిలో దిగారు. మొదటి ఎన్నికలోనే ఘన విజయం సాధించి సత్తా చాటారు. ఆ తర్వాత ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చారు. ఎంత ఎదిగినా ఇప్పటికీ తనకు రాజకీయ భిక్ష పెట్టిన గురువు కె.ఎం. ప్రతాపే అంటారు శేషగిరి.





# కాంగ్రెస్ టూ బిజెపి వయా బిఆర్ఎస్

## ఏ పార్టీలో ఉన్నా ప్రజలతోనే ఆయన జీవితం

1999లోనే కుత్బుల్లా పూర్ కాంగ్రెస్ లో కార్యదర్శి పదవిని సమర్థవం తంగా నిర్వర్తించారు శేషగిరి. అలా ఆయన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీలో పురుడు పోసుకుంది. తెలంగాణా ఉద్యమ సమయంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు శేషగిరి. ఉద్యమ విజయం అనంతరం బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఏర్పడ్డాక అందులో చేరారు. కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద గౌడ్. మేడ్చల్ మల్కాజగిరి జిల్లా బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల తో కలిసి బి.ఆర్.ఎస్. లో ఏళ్ల తరబడి కొనసాగారు. ఒక సారి కౌన్సిలర్ గా మూడు సార్లు కార్పొరేటర్ గా గెలిచి ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.











నిజానికి బి.ఆర్.ఎస్. లో నేతలకు కొదవ లేదు. ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పోటీ పడేందుకు అర్హులైన నేతలు చాలా మంది ఉన్నారు. అప్పటికే కె.పీ. వివేక్, శంభీపూర్ రాజు వంటి సీనియర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే 2023 ఎన్నికలు వచ్చాయి. బిజెపి నుంచి శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. ఆయన స్థానంలో స్థానికంగా బలమైన నాయకుణ్ని తమ పార్టీలో చేర్పించాలని బిజెపి నాయకత్వం భావించింది. ఈ సమయంలోనే భారతీయ జనతా పార్టీ నుండి శేషగిరికి పిలుపు. బిజెపిలో చేరాల్సిందిగా ఆహ్వానం. ఈటల రాజేందర్,కిషన్ రెడ్డి వంటి దిగ్గజాల భరోసాతో తనను నమ్ముకున్న అనుచరులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు శేషగిరి. అందరూ మీరు బిజెపిలో చేరడమే కరెక్ట్. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవికి పోటీ పడాలంటే బిజెపియే సరియైనది అని చెప్పడంతో బిజెపిలో చేరారు. బి.ఆర్.ఎస్. లో ఉన్నంత వరకు ఎమ్మెల్యే కే.పి.వివేకానంద , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులతో సన్నిహితంగా ఉంటూ పార్టీ అజెండా ప్రకారం విధేయంగానే పనిచేశారు శేషగిరి. అందుకే ఆయన బిజెపిలో చేరాలనుకున్నప్పుడు ఆ ఇద్దరికీ చెప్పే బిజెపిలో

అడుగు పెట్టారు.

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# జనంలో బిజెపికి అంత ఆదరణ ఉందని ఊహించలేదు

## ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోయినా అదరగొట్టాం



తెలంగాణా బిజెపి నాయకత్వం పిలుపు మేరకు శేషగిరి బిజెపిలో చేరారు. చేరడానికి ముందు తన అనుచరులు, అనుయాయులు, శ్రేయోభిలాషులు, సలహాదారులు అభిమానులు స్థానిక ప్రజలతో భేటీ అయ్యి వారితో సమాలోచనలు చేసి వారి అనుమతితోనే బిజెపిలో చేరారు. ప్రజాభిప్రాయానికి శేషగిరి ఎంత విలువనిస్తారన్నదానికి ఇదే తిరుగులేని నిదర్శనం.బిజెపిలో చేరడం అయితే చేరారు కానీ ప్రజల్లో అది ఎంతగా పాతుకుపోయిందో శేషగిరికి తెలీదు. బిజెపికి తెలంగాణ ప్రజల గుండెల్లో బలమైన స్థానమే ఉందని తెలిసి ఆయన ఆశ్చర్యపోవడమే కాదు..తాను సరియైన నిర్ణయమే తీసుకున్నానని తెలుసుకుని సంతృప్తి చెందారు. ఎన్నికలకు ఎక్కువ రోజుల సమయం లేదు. కేవలం పది రోజులు మాత్రమే ఉంది. అయినా ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ప్రజలు మంచి మద్దతే ఇచ్చారు. కేవలం ఆరు ఓట్లతోనే ఓటమి చెందాం.









## ఉద్యమ వీరుడు ఈటల రాకతోనే

# ఉత్సాహం ఉరకలెత్తింది

### ప్రజాసమస్యలపై ఈటల ముందుండీ ఉద్యమాలు నడిపిస్తున్నారు

ఇంతకాలం సరియైన నాయకత్వం లేక పార్టీ నిద్రాణంగా ఉంది. ఉద్యమ యోధుడు అయిన ఈటల రాజేందర్ రాకతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోందన్నారు శేషగిరి. ఏ సమస్య వచ్చినా ఈటల తాను ముందుండీ ఉద్యమాన్ని నడిపిస్తున్నారని శేషగిరి కొనియాడారు. హైడ్రా ముసుగులో తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను అన్యాయంగా కూల్చి వేస్తోన్న తరుణంలో ఈటల రాజేందర్ అమాంతం వచ్చి పేదల తరపున మహోద్యమానికి నడుం బిగించారని..దాంతో పార్టీ శ్రేణుల్లోనూ జోష్ వచ్చిందని శేషగిరి అన్నారు.

సీనియర్ నాయకుడే ప్రజల తరపున వకాల్తా పుచ్చుకుని చురుగ్గా ఉద్యమాలు నిర్మిస్తోంటే పార్టీలోని యువ కార్యకర్తల్లో ధైర్యం ఉత్సాహం వస్తున్నాయన్నారు. ప్రతీ నియోజక వర్గంలోనూ బిజెపిలో ఎమ్మెల్యే అభ్యర్థికి అర్హతలు ఉన్నవారు కనీసం ముగ్గురు ఉన్నారని శేషగిరి అన్నారు. ప్రజలకోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను నిజాయితీగా క్రమశిక్షణతో అంకిత భావంతో ముందుకు తీసుకుపోయేవారికి బిజెపి నాయకత్వం పెద్ద పీట వేస్తుందన్నారు శేషగిరి.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# బిజెపిలో చేరినా మైనారిటీ సోదరులను నా వెంటే ఉన్నారు

బి.ఆర్.ఎస్. నుంచి బిజెపిలో చేరాను. ఆ తర్వాత మైనారిటీ సోదరులను నాకు అండగా ఉంటారో లేదో అన్న అనుమానం వచ్చింది. అయితే బిజెపిలో చేరిన తర్వాత కూడా ముస్లింలు, క్రైస్తవులు నా వెంటే ఉన్నారు. దానికి కారణం బిజెపి కేంద్రంలో అనుసరిస్తోన్న విధానాలే. మైనారిటీలకు బిజెపి పెద్ద పీట వేస్తోంది. అందుకే ఆ వర్గాలు నా వెంబడే ఉన్నాయి. గాజులరామారం డివిజన్ లో గతంలో నేను మైనారిటీలకు చేసిన మంచిపనులను వారు మర్చిపోలేదు.



బి.ఆర్.ఎస్. లో ఉన్నప్పటి కంటే కూడా బిజెపిలో చేరిన తర్వాతనే మైనారిటీ సోదరులు తమ కార్యక్రమాలకు నన్ను ఎక్కువగా పిలుస్తున్నారు. ఇది నిజంగా ఆశ్చర్యకరమే. కాకపోతే బిజెపి విధానాలు నిశితంగాగమనిస్తే ఆశ్చర్యపోనవసరం లేదని అర్థమైంది.

# నాన్న లెఫ్ట్... అమ్మ రైట్..

# నేను స్ట్రెయిట్





మాది కమ్యూనిస్టు కుటుంబం. మా నాన్న గారు కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రజాపోరాటాల్లో రాజీలేకుండా పాల్గొన్నారు. చిన్నప్పుడు ఆయన భావజాలం నాకూ అబ్బింది. ఇక మా తల్లిగారు అందుకు భిన్నం. ఆమె రైట్ భావజా లంతో పని చేస్తారు. ఆరెస్సెస్ లో యాక్టివ్ గా ఉండే వారు. నాకు అమ్మా.. నాన్నల ఆలోచనలు రెండూ కలగలిసిన భావజాలం వచ్చినట్లుంది. నేను పూర్తిగా లెఫ్టూ కాదు..పూర్తిగా రైటూ కాదు ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడే స్ట్రెయిట్ రూట్ నాది. అనుక్షణం ప్రజలతో ఉండాలి. ప్రజలతోనే మమేకం అవుతూ ముందుకుసాగాలి. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండాగా రాజకీయాలు చేయాలి అన్నది నా సిద్ధాంతం. అందుకే ఇజాల కన్నా నిజాలకే నేనే ఎక్కువ ప్రాధాన్యతనిస్తానన్నారు శేషగిరి.



# పాతికేళ్లుగా ఆయనే ఉన్నారు

## ప్రతీ అభివృద్ధి పథకంలోనూ ఆయన ప్రమేయమే ఉంది

1999 నుండి ఇప్పటి వరకు రావుల శేషగిరి గాజుల రామారం డివిజన్ లో పదవుల్లో కొనసాగుతున్నారు. పార్టీలు మారచ్చు. ప్రభుత్వాలు మారచ్చు. కానీ లోకల్ గా రావుల శేషగిరి మాత్రం మారలేదు. ఆయనతో డివిజన్ ప్రజలకున్న అనుబంధంలోనూ మార్పు రాలేదు. కాంగ్రెస్ లో ఉన్నా బి.ఆర్.ఎస్. లో ఉన్నా బిజెపిలో చేరినా తన లక్ష్యం తన ఏలుబడిలో ఉన్న ప్రజల అవసరాలు తీర్చడం..అభివృద్ధి ఫలాలు వారికి నిజాయితీగా అందించడమే అంటారు శేషగిరి. గాజుల రామారంలో 1999 నుండి ఇప్పటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కుల సుందరీకరణ, దేవాలయాల అభివృద్ధి, నిర్వహణ, వివిధ మతాలకు చెందిన వారికి తలలో నాలికలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించడం వంటి అన్ని కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు శేషగిరి. అందుకే గాజుల రామారం 1999 నుండి 2025 వరకు ఎన్ని మలుపులు తిరిగిందో..ఎంత అభివృద్ధి చెందిందో ఆ ప్రస్థానంలో అడుగడుగునా తన పాత్ర ఉండడం తన పూర్వజన్మ సుకృతమే అంటారు శేషగిరి.





# శేషగిరి షాకింగ్ ప్రామిస్ తో షాకైన ఇంద్రకరణ్ రెడ్డి



ప్రజల్లో ఉండేవారికి ఎప్పుడూ కూడా వారికి ఏం చేద్దాం అనే ఉంటుంది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న శేషగిరి కాల క్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీలో చేరారు. ఆ పార్టీలో ఉన్నప్పుడే ఓ సారి పార్టీ అగ్రనేత ఇంద్రకరణ్ రెడ్డి గాజుల రామారం డివిజన్ లో ఎన్నికల ప్రచారానికి వచ్చారు. స్థానిక నాయకుడిగా శేషగిరి మాట్లాడుతూ ప్రజలకు ఒక హామీ ఇచ్చేశారు. నిజానికి ఆ హామీ ఇవ్వబోతోన్నట్లు ఇంద్రకరణ్ రెడ్డికి కూడా చెప్పలేదు. ఒక వేళ ముందుగానే ఫలానా హామీ ఇస్తానంటే ఆయన వద్దని ఉండేవారేమో.ఈ అనుమానంతోనే శేషగిరి ఎన్నికల సభా వేదిక పై నిలబడి కైసర్ నగర్ కు రోడ్డు వేసి తీరతాం. ఆ రోడ్డు వేసిన తర్వాతనే ఓట్లు అడుగుతాం.

రోడ్డు వేస్తేనే మీరు మాకు ఓటు వేయండని హామీ ఇచ్చారు. దాంతో ప్రజలు  చప్పట్లు కొట్టేశారు.ఇది చూసి ఇంద్రకరణ్ రెడ్డి  షాక్ అయ్యారు. సభ ముగిసిన తర్వాత శేషగిరిని వెంటబెట్టుకుని కారులో వెళ్లిన ఇంద్రకరణ్ రెడ్డి ఏంటి శేషగిరీ అలాంటి హామీ  ఎలా ఇచ్చేశావు? అని కొద్దిగా అసహనం నిండిన స్వరంతో కంగారు కంగారుగా అడిగారు. దానికి శేషగిరి సమాధానం ఒక్కటే. ఏంది  సారూ..మీరు తలచుకుంటే జరగనిది ఏం ఉంటుంది? అనేశారు. అన్నట్లుగానే కైసర్ నగర్ కు ఆగమేఘాల మీద ముందుగా కంకర రోడ్డు వేశారు. ఆ తర్వాత పూర్తి స్థాయి రోడ్డు పడిపోయింది. అంతే కాదు వీధుల్లో సెంట్రల్ లైట్లు కూడా ఏర్పాటు చేశారు.  ప్రజల అవసరాలు తీర్చడంలో శేషగిరి చొరవ నిజాయితీ అలా ఉంటాయి.







## సామాన్య ప్రజలు పలకరించినా

# కారు దిగిపోవడమే

**ఏ అవసరం వచ్చినా సైకిల్ మీద అయినా వెళ్లిపోవడమే**

**నిరాడంబరానికి నిలువెత్తు నిదర్శనంగా రావుల శేషగిరి**





పాతికేళ్లుగా రావుల శేషగిరి ప్రజలతోనే కొనసాగుతున్నారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉందని ఫోన్ చేస్తే చాలు.. మీరు ఎక్కడ ఉన్నారు? అని అడిగి వారున్న చోటకు వెళ్లిపోతారు శేషగిరి. ఆయన ఏ గల్లీకి వెళ్తే అదే ప్రజాదర్బార్. అక్కడినుండి మరికొంతమంది స్థానికుల సమస్యలు పరిష్కరించేస్తారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా పని ఉందని ఎవరైనా అడిగితే ఆ తర్వాత తానే చొరవ తీసుకుని ఆ పని పూర్తి చేసి తానే స్వయంగా ఫోన్ చేసి ఆ రోజున పని అడిగారు మళ్లీ పతా లేరు..మీ పని అయిపోయింది.. ఆఫీసుకెళ్లి కాగితాలు తీసుకోండి అని శేషగిరి చెబుతారు.





ఇది వారంలో ఏడు రోజులు ఏడాదిలో 365 రోజులు రోజులో 24 గంటలూ జరుగుతూనే ఉంటుంది. ఇలా ప్రజలతోనే ఉంటారు కాబట్టే ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు శేషగిరిని గెలిపిస్తూనే వస్తున్నారు. ఆయన చెప్పిన నేతలకే ఓటు వేస్తున్నారు. ఆయనకు ఓ చిన్న కారు ఉంది. ఉదయాన్నే బయటకు వచ్చినపుడు ఆ కారులోనే జనంలోకి వెళ్తారు. దారి మధ్యలో ఏ సామాన్యుడు పలకరించినా..వెంటనే కారు దిగి వారితో కలిసిపోయి నడుచుకుంటూ వెళ్లిపోతారు. ఎవరైనా దగ్గర్లో చిన్న పని ఉంది మీరు రావాలని కోరతే. ..వారి కున్నది సైకిల్ అయినా.. స్కూటర్ అయినా వెనకాల ఎక్కి కూర్చుని వెళ్లిపోతారు. అంత నిరాడంబరంగా ఉంటారు కాబట్టే జనం ఆయన్ను తమ వాడిగా భావిస్తున్నారు.



# అన్నపూర్ణ దేవాలయ పరిరక్షణకు కంకణం కట్టారు

## నిత్యాన్నదాన వ్రతాన్ని దేవాలయం ద్వారా సాగిస్తున్నారు

స్థానికంగా అన్నపూర్ణ దేవాలయం ఉంది. యోగాచార్య జగన్ గురూజీ దానికి వ్యవస్థాపకులు. అయితే ఆ దేవాలయ అభివృద్ధికి శేషగిరి విశేష కృషి చేశారు. ఓ సందర్భంలో ప్రభుత్వ అధికారులు పోలీసుల రక్షణతో అన్నపూర్ణ దేవాలయాన్ని కూల్చి వేయడం మొదలు పెట్టారు. ఈ సమయంలో శేషగిరి వేరే చోట దేవాలయ దర్శనానికి వెళ్లారు. ఈ సమాచారం అందుకోగానే



స్థానిక నేతలతోనూ అధికారులతో మాట్లాడి దేవాలయ విధ్వంసాన్ని ఆపారు. ఆ తర్వాత భక్తి భావం ఉన్న తనలాంటి చాలా మంది తో కలిసి దేవాలయాన్ని అద్భుతమైన రీతిలో అభివృద్ధి చేశారు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



ఈ దేవాలయం ప్రత్యేకత ఏంటంటే.. 365 రోజులూ ఇక్కడ పేదలకు నిత్యాన్నదానం చేస్తూ ఉంటారు. ఏ పేదవాడికైనా ఎక్కడైనా భోజనం దొరక్కపోతే.. గాజుల రామారంలో అన్నపూర్ణ దేవాలయం ఉంది కదా అక్కడ దొరుకుతుంది పో అని చెప్పే వాతావరణం ఉంది. రానున్న రోజుల్లో ఈ దేవాలయంలో అన్నదానంతో పాటు ఉదయాన్నే ఫలహారాలు కూడా ఉచితంగా అందించే ఏర్పాట్లు చేయబోతున్నామని శేషగిరి చెప్పారు.



# ప్రజల దాహార్తి తీర్చిన రోజును

# జీవితంలో మర్చిపోలేను

## ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇవ్వడం పూర్వజన్మ సుకృతమే

ఏ పదవిలో ఉన్నామన్నది కాదు క్వశ్చన్. ప్రజలకు ఎంత మంచి చేశామన్నది పాయింట్. ఎంతకాలం పదవిలో ఉన్నామన్నది కాదు ప్రశ్న. ఎంత అభివృద్ధి చేశాం..ఏం సంక్షేమం చేశామన్నదే ముఖ్యం అంటారు శేషగిరి.కౌన్సెలర్ గా, కార్పొరేటర్ గా సుదీర్ఘ కాలం పదవుల్లో ఉన్న శేషగిరి ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మంచి పనులు చాలానే చేశారు.అన్నింటిలోకీ ఆయనకు స్వతహాగా సంతృప్తినిచ్చిన మంచి పని మాత్రం గాజులరామారం డివిజన్ ప్రజల దాహార్తి తీర్చడమే. ఎందుకంటే మంచినీటి



కట కటలు ఎంత నరకయాతన పెడతాయో శేషగిరికి స్వయంగా



అనుభవం ఉంది. ఆయన కూడా సైకిల్ కి రెండు వైపులా డబ్బాలు కట్టుకుని నీళ్ల ట్యాంకర్ వచ్చినపుడు క్యూలో నిలబడి మంచినీళ్లు పట్టుకున్నారు.

tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

కేవలం తాగునీటి కోసం అన్ని పనులూ పక్కన పెట్టేసి బస్తీ ప్రజలు వీదుల్లో నీళ్ల ట్యాంకర్ వెంబడి పరుగులు తీయడం ఆయనకు బాగా గుర్తు. అటువంటి పరిస్థితి పగవాడిక్కూడా ఉండకూడదంటారు శేషగిరి. అధికారానికి దగ్గరగా ఉంటే ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించి తీరాలని ఆయన ప్రతిజ్ఞ చేసుకున్నారు. అనుకున్నట్లుగానే బి.ఆర్.ఎస్. అధికారంలోకి రాగానే శేషగిరి తన కలను సాకారం చేసుకున్నారు. తన డివిజన్ ప్రజల తాగునీటి సమస్య శాస్వతంగా పరిష్కరించారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ మంజూరు చేయించి తాగునీటి వెతలకు తెరదించారు. శేషగిరి కార్పొరేటర్ గా ఉన్నప్పుడే





కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కె.పి. వివేక్ ఉన్నారు. వివేక్ చొరవతో డివిజన్ లో వాటర్ ట్యాంక్ కూడా నిర్మించారు. రక్షిత మంచినీటిని అందించగలగడం తన జీవితంలోనే మర్చిపోలేని సంక్షేమం అంటారు శేషగిరి.

# పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల్లో మన పథకాలుండాలి

## మనం చేసిన పనులు ప్రజల గుండెల్లో నిలిచిపోవాలి

పదవులు శాశ్వతం కాదు. రాజకీయాలు శాశ్వతం కాదు. మనుషులతో అనుబంధాలు మాత్రం కచ్చితంగా శాశ్వతమైనవి అంటారు శేషగిరి. మనం ఈ రోజు ఉంటాం..రేపు మరో చోటకు పోతాం.. కాకపోతే మనం ఉన్నప్పుడు మనం చేసిన మంచి పనులు ప్రాజెక్టులు మన పేరు మీద శాస్వతంగా ఉండిపోవాలి అంటారాయన. కేవలం అనడమే కాదు..దానికి అనుగుణంగానే వ్యవహారాలు చక్కబెట్టారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా.. తన డివిజన్ అభివృద్ధికోసం నిధులు రాబట్టుకునేవారు. పనులు చేయించుకునే వారు. శేషగిరి సచివాలయానికి వస్తున్నారంటే అది ప్రజలకు సంబంధించిన సమస్యమీదే అయి ఉంటుందని పాలకులకూ



తెలుసు. అందుకే శేషగిరి ఏ డిమాండ్ తో వెళ్లినా ప్రభుత్వంలో ఉన్నవారు వెంటనే దాన్ని పరిష్కరించేవారు.





ఈ క్రమంలో ఆయన పార్టీల కతీతంగా అందరినీ కలుపుకుపోయేవారు. జగన్ గురూజీ స్థాపించిన అన్నపూర్ణ దేవాలయ పరిరక్షణే కాదు.. ఉషోదయ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారు. కులాలకూ మతాలకూ అతీతంగా వ్యవహరించే శేషగిరి గాజులరామారం డివిజన్ లో మైనారిటీ సోదరుల కోసం మసీదులు, చర్చిలు కూడా నిర్మించారు. ఈ డివిజన్ లో హెచ్.ఎం.టి. ల్యాండ్ పక్కనే ఖాళీ స్థలం ఉండేది. ఓ ఎన్నికల ప్రచార సమయంలో అక్కడ తమ అభ్యర్థిని గెలిపిస్తే ఆ ఖాళీ స్థలంలో నమాజులు చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తానని శేషగిరి హామీ ఇచ్చారు.



దానికి కట్టుబడి అక్కడే తన సొంత నిధులతో ఈద్గా మైదానం కట్టించారు. అప్పటినుంచి ఇప్పటికీ రంజాన్ మాసంలో ముస్లింలు అక్కడే నమాజులు చేసుకుంటున్నారు. ఇది తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందంటారు శేషగిరి.

# నన్ను ఆదరించిన నేలకు చాలా చేయాలి

## నన్ను దీవించిన ప్రజలకు ఎంతో చేయాలి





ఆరోగ్య సమస్య వస్తే పేద , మధ్య తరగతి ఇళ్లు తల్లకిందులైపోతున్నాయి. ఆసుపత్రిలో వైద్యం చేయించాలంటే ఆస్తులు అమ్ముకోవలసిన దుస్థితి ఉంది. ఇది నన్ను బాగా కలచి వేసే విషయం. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కూడా ఈ వర్గాలను ఆదుకునే స్థాయిలో ఉండే పరిస్థితి లేదు. అందుకే ప్రభుత్వ పరంగా మల్టీ పర్పస్ ఆసుపత్రులను నిర్మించి ఈ వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నది నా లక్ష్యం. వైద్యం తర్వాత కుటుంబాలు అప్పుల్లో మునిగిపోయేది పిల్లల చదువుకోసమే.

గాజుల రామారం డివిజన్ లో ప్రభుత్వ భూములకు కొదవ లేదు. ఆ భూముల్లోనే ఇక్కడి చిన్నారులకు అవసరమైన విద్యాసంస్థలను ప్రభుత్వ ఆధీనంలో ఏర్పాటు చేయాలన్నది నా రెండో ఆలోచన. వీటితో పాటు చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలి. నేను ఎమ్మెల్యేనైతే మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కచ్చితంగా ఈ దిశగా అడుగులు వేస్తాం.







S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# సమాజానికి పనికొచ్చే పనులవైపు దృష్టి సారించండి

## యువతకు బిజెపి నేత శేషగిరి పిలుపు

యువత బాధ్యతగా మెలగాలని పిలుపు నిచ్చారు శేషగిరి.' మీ తల్లి దండ్రులు మీపై ఎన్నో ఆశాలు పెట్టుకుని మిమ్మల్ని పెంచుతున్నారు. మీరు బైక్ రైడింగ్స్, డ్రగ్స్, ఆకతాయి పనుల వైపు మళ్లి మీ పెద్దలకు తలవంపులు తేకండి..

ఆకతాయి పనులతో తల్లిదండ్రులకు తలవంపులు తేకండి



సమాజానికి మంచిచేసే పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయండి' అని శేషగిరి సూచించారు. ఫలానా వారిని కొట్టమని ఏ మతం చెప్పదు..పెద్దలకు మర్యాద ఇవ్వాలనే ఏ ధర్మం అయినా చెబుతుం దని ఆయన అంటున్నారు. యువత సమాజాన్ని ప్రేమించి.. సంప్రదాయ బద్ధంగా జీవించాలని సలహా ఇచ్చారు.





ఈ రోజుల్లో తల్లి దండ్రులను తిన్నవా అని అడిగే వారు లేరు. ఇదేం సంస్క ృతో అని శేషగిరి ఆవేదన వ్యక్తం చేశారు.సమాజానికి ఏది మంచిదో దాన్ని మాత్రమే తీసుకుని సమాజానికి చేటు చేసే సంస్క ృతిని విడిచి పెట్టాలన్నారు. మన దేశాన్ని పర్యటించే విదేశీయులు చక్కగా బొట్టు పెట్టుకుని సంప్రదాయ బద్ధంగా ఉంటున్నారు. మనం మాత్రం మన సంస్కృతిని కట్టుబాట్లను పక్కన పెట్టి విదేశీ సంస్క ృతి వైపు వెర్రితలలు వేస్తున్నాం అని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ సంస్క ృతి..సంప్రదాయాలపై ప్రతీ ఒక్కరు తమ ఇంటి నుంచే నేర్చుకోవాలన్నారు. ఒక మహిళ వెళ్తోంటే ఆమెకు దండం పెట్టే సంస్కృతి రావాలని ఆయన ఆకాంక్షించారు.





# శేషగిరి అన్నని ఎమ్మెల్యే చేయడమే నా లక్ష్యం



నేను 1990లో హైదరాబాద్ వచ్చాను. వచ్చిన కొత్తలోనే శేషగిరితో పరిచయం ఏర్పడింది. 1996 నుంచి ఇద్దరి మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. శేషగిరి నా సొంత అన్న కంటే ఎక్కువగా భావిస్తాను. ఇద్దరం కలిసి గాజులరామారంలో చాలా కార్యక్రమాలు చేశాం. కాపు సేవాసమితి ఏర్పాటు చేసి ఎన్నో కార్య క్రమాలు చేపట్టాం. కులాలు, మతాలకతీతంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. 2016 ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోనే అత్యధికంగా పదివేల ఓట్ల మెజారిటీతో గెలిచి శేషగిరి అన్న కార్పొరేటర్ గా సత్తా చాటడం మర్చిపోలేని మంచి జ్ఞాపకం. గాజుల రామారంలో మహానాయకుడు వంగవీటి మోహన రంగా విగ్రహం ఏర్పాటులోనూ శేషగిరి కీలక పాత్ర పోషించారు. ఆయన బిజెపిలో ఉన్నా మరో పార్టీలో ఉన్నా ఆయన్ను ఎమ్మెల్యేగా చూడాలన్నదే నా ఆకాంక్ష. అందుకోసం ఏం చేయడానికైనా సిద్ధం.

**-ఆంజనేయులు**

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# శత్రువును కూడా కలుపుకుపోయే మనస్తత్వం







శేషగిరి మొదటి సారి కౌన్సెలర్ గా గెలిచినప్పటినుంచి నాకూ ఆయనకూ మధ్య అనుబంధం ఏర్పడింది. ఏటా మా మధ్య సాన్నిహిత్యం పెరుగుతూనే ఉంది. మొదట్లో ఆయనతో పాటు కాంగ్రెస్ లో ఉండే వాడిని. ఆయన టి.ఆర్.ఎస్. లో చేరినపుడు ఆయనతో పాటే నేనూ గులాబీ పార్టీలో చేరాను. నాకు డిసిసి పదవి రావడంలో శ్రీశైలం గౌడ్ తో పాటు శేషగిరి అన్న పాత్ర కూడా చాలా కీలకం.ఆ తర్వాత మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి రావడంలోనూ శేషగిరి సహాయం ఉంది. ఇపుడాయన బిజెపిలో చేరారు. పార్టీలు మారినా మా మధ్య స్నేహ సంబంధం మాత్రం అలానే కొనసాగుతోంది. కొనసాగుతుంది కూడా. ఏళ్ల తరబడి ఒక కుటుంబంగా పెరిగాం. శేషగిరి రాజకీయంగా భీష్ముడే. రాజకీయాల్లో ఆయన్ను అర్థం చేసుకోవడం ఇప్పటికీ సాధ్యం కాదు నాకు. ఏ చిన్న మనిషికి ఏ సాయం అవసరమైనా శేషగిరి ముందుండి పరిష్కరిస్తారు. అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం. శత్రువును కూడా మంచి మనసుతో అక్కున చేర్చుకునే ఔదార్యం శేషగిరి సొంతం.

-శివ ఈశ్వరరావు

# సుదీర్ఘం అనుబంధం మాది

# ప్రేమానురాగాల బాట అది





శేషగిరి తో 1982 నుంచి మంచి దోస్తానా ఉంది. ఇద్దరం రాజకీయాల్లో కలిసే అడుగులు వేశాం. చాలా ఏళ్ల పాటు కాంగ్రెస్ లో ఉన్నాం. మా ఇద్దరిదీ నల్లగొండ జిల్లానే. కాకపోతే ఆయనది సూర్యాపేట అయితే నాది భువనగిరి. మా ఇద్దరి మధ్య ప్రేమానురాగాలకు కొదవ లేదు.వాళ్ల ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా నేను అక్కడ ఉంటా. మా ఇంట్లో ఏం జరిగినా శేషగిరి ఉండాల్సిందే. మేమే కాదు మా తల్లి దండ్రులతోనూ శేషగిరికి అంతే అనుబంధం..ఆయన తల్లి దండ్రులు నన్ను బిడ్డలానే ఆదరించేవారు. రెండు కుటుంబాల మధ్య అరమరికలు లేని ఆప్యాయతానురాగాలు అలానే కొనసాగుతున్నాయి.

-జగన్

# వేర్వేరు పార్టీల్లో ఉన్నా మా అనుబంధాలు సజీవం





1992లో శేషగిరితో పరిచయం. ఇంచుమించు మూడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ మా మధ్య ఎలాంటి పొరపొచ్చాలూ లేవు. నిరంతరం ప్రజలకోసం ఆలోచించే శేషగిరి కాంగ్రెస్ లో ఉన్నప్పుడు నేను టిడిపిలో ఉన్నా. పార్టీలు వేరైనా ప్రజలకోసం కలిసే పనిచేశాం. ఇప్పుడు ఆయన బిజెపిలో ఉన్నారు. ఇద్దరం ఒక పార్టీలో లేకపోయినా ఇప్పటికీ మానసికంగా కలిసే ఉన్నాం. ప్రజాసేవకోసం ఎప్పుడూ కలిసే అడుగులు వేస్తాం.

-బసవరాజ్

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



# నాకు అమ్మా నాన్నల తర్వాత
# శేషగిరే పెద్ద దిక్కు





2006 ప్రాంతంలో మేం రావినారాయణ రెడ్డి నగర్ కు వచ్చాను. అప్పటి నుంచి శేషగిరితో మంచి స్నేహం కొనసాగుతోంది. మా అమ్మా నాన్నల తర్వాత నా గురించి మంచిగా ఆలోచించి నాకు సలహాలు ఇచ్చేది శేషగిరే. అందుకే ఆయన మా ఇంటికి పెద్ద దిక్కు అంటాను నేను. కార్పొరేటర్ గా ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే తీర్చేవారు. ప్రజాసమస్యలపై నేను ఏం అడిగినా వెంటనే దాన్ని పూర్తి చేసేవారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీశైలం గౌడ్ సాబ్ ద్వారానే నాకు శేషగిరి పరిచయం. ఆ తర్వాత నుంచి ప్రజాసేవలో ఆయన చేపట్టే ప్రతీ మంచి పనికీ నేను సాక్షినే. అనుక్షణం ప్రజలతో మమేకం అయ్యే అరుదైన నాయకుడు శేషగిరి. అటువంటి నేతలను చాలా అరుదుగా చూస్తాం. అటువంటి వ్యక్తితో పరిచయం ఉన్నందుకే నాకు చాలా గర్వంగా ఉంది.

**-మురళి**

# ప్రేమ పంచడమే ఆయనకు తెలుసు

ఎవ్వరినీ నొప్పించరు..ఎవ్వరినీ తక్కువ చేసి మాట్లాడరు శేషగిరి వంటి వ్యక్తులు చాలా తక్కువగా ఉంటారు. నూటికో కోటికో ఒక్కరుంటారేమో. నాకు ఆయనతో పరిచయం అయ్యిందగ్గరనుంచి చూస్తున్నా. సాటి మనిషిని చాలా ప్రేమగా చూస్తారాయన. ఎవ్వరినీ పల్లెత్తు మాట అనరు. పొరపాటున కూడా ఎదుటి మనిషిని నొప్పించరు. అందరూ బాగుండాలనుకునే మనస్తత్వం. అందుకే ఆయనతో స్నేహం చాలా హాయిగా ఉంటుంది. ఆయన



ఏ పార్టీలో ఉన్నా ఆయన విజయం కోసం నేను కృషి చేస్తూనే ఉంటా. జీవితాంతం ఆయనతోనే ఉంటా.

-లాల్ మహమ్మద్

జనం గుండెల్లో సెటిల్ అయిపోయారు కాబట్టే

# ఓటమి ఎరుగరు



ఒక సారి కౌన్సెలర్ గా, మూడు సార్లు కార్పొరేటర్ గా గెలిచిన మా శేషగిరి అన్నకు ఓటమి అంటే ఏంటో తెలీదు. దానికి కారణం ఆయన ఎప్పుడూ ప్రజలతోనే ఉంటూ.. వారి సమస్యలపైనే పోరాడతారు కాబట్టే. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గాజులరామారం డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు సాధించడంలో శేషగిరికి తిరుగులేదు. ప్రజల సమస్యలు తనంతట తానుగా తెలుసుకుని వారు అడక్క ముందే వాటి



పరిష్కారానికి ఆయన కృషి చేస్తారు. అందుకే ఏళ్ల తరబడి ప్రజలు ఆయనకు అండగా ఉన్నారు. నేనూ శేషగిరి కలిసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం చాలా సంతోషకరం. నా జీవితంలో శేషగిరితో...మర్చిపోలేని జ్ఞాపకాలు చాలా ఉన్నాయి.

-నారాయణ

# జనతా గ్యారేజ్ కాదు
# ఇది శేషగిరి గ్యారేజ్

## మన మాట

అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405



చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

SANDESH PLUS